పత్రికాప్రకటన                                        కాకినాడ, మార్చి 24, 2019.

క్షయ వ్యాధి ఒక అంటు రోగమని, ఇది తీవ్రమైన ప్రజారోగ్య సమస్య అని, టిబిని అరికట్టడం మన అందరి బాధ్యతని జిల్లా కలక్టరు కార్తికేయ మిశ్రా తెలిపారు.

ఆదివారంనాడు కాకినాడ సామాన్య ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీని కలక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ జిజిహెచ్ నుండి బాలాజీ చెరువు వరకు సాగింది. ఈ సందర్భంగా జిల్లా కలక్టరు కార్తికేయ మిశ్రా మాట్లాడుతూ టిబిని అంతం చేయడానికి ఇది సమయమని ప్రపంచ ఆరోగ్య సంస్థ నినాదమిచ్చిందన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులు వైద్యులు నిర్దేశించిన సమయం ఆరు నెలలు నిరంతరాయంగా మందులు వాడితే పూర్తిగా వ్యాధి తగ్గిపోతుందన్నారు. క్షయ వ్యాధి సోకిన రోగి మందులు వాడకుండా నిర్లక్ష్యం చేస్తే ఒక సంవత్సకాలంలో 10 నుండి 15 మంది క్రొత్త వారికి ఈ వ్యాధి వ్యాపిస్తుందన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు మరియు రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారికి క్షయ వ్యాధి వచ్చే అవకాశం ఉందన్నారు. జిల్లాలో క్షయ వ్యాధిగ్రస్తులు. చికిత్స తీసుకుంటున్న టిబి కేసులు 4793, యండిఆర్ టిబి కేసులు 296, చికిత్సతీసుకుంటున్న టిబి మరియు ఎయిడ్స్ కేసులు 400 ఉన్నాయన్నారు. టిబి ఇన్‌ఫార్మెంట్‌కు 500 రూపాయలు, ట్రీట్‌మెంట్ సపోర్టర్‌కు టిబి కేసుకుగాను 1000 రూపాయలు చెల్లించడం జరుగుతుందని కలక్టర్ తెలిపారు. ఇప్పటి వరకు టిబి వ్యాధి గ్రస్తులకు న్యూట్రీషనల్ సపోర్ట్ కోసం 3574 మంది రోగులకు 97 లక్షల 27 వేల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ప్రతి క్షయ వ్యాధి గ్రస్తుడుకి పోషణ మద్దత్తుకు నెలకు 500 రూపాయలు మరియు ట్రైబల్ పేషంట్‌కు ట్రావెలింగ్ అలవెన్స్‌గా 750 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని కలక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా. టి.రమేష్ కిషోర్, టిబి కంట్రోల్ అధికారి డా.ఎన్.ప్రసన్నకుమార్, ఎడిఎంహెచ్ఓ టిఎస్ఆర్ మూర్తి, జిజిహెచ్ సూపరింటెండెంట్ యం.రాఘువేంద్రరావు, లెప్రసీ అండ్ ఎయిడ్స్ కంట్రోల్ అధికారి డా. యం.పవన్ కుమార్, డా.కేశవ ప్రసాద్, జిజిహెచ్ సిఎస్ఆర్‌యంఓ డా.సత్యసుశీల, నర్సింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.